# ప్రజల భాగస్వామ్యంతో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' విజయవంతం




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 22 ఏప్రిల్ 2026
పేజీలు : 8


# కొత్త బొగ్గు అమ్మకం విధానంలో ప్రభుత్వ సంస్థలు సత్తా చాటాలి

కోల్ ఎక్స్ఛేంజ్ అమ్మకం విధానంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ తక్కువ ధరకు బొగ్గు విక్రయించి మార్కెట్లో నిలదొక్కుకోవాలి

దేశవ్యాప్త బొగ్గు గనుల పనితీరుపై సమీక్షలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సూచనలు

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి




భారతదేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్న నేపథ్యంలో ప్రతీ ప్రభుత్వ సంస్థ కూడా బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పోటీ మార్కెట్లో నిలదొక్కుకునేలా కృషి చేయాలని, సింగరేణి సంస్థ కూడా ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని, నాణ్యతా ప్రమాణాలు పెంచుకొని ముందుకు సాగాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ప్రజా పాలన కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు



మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సెల్‌ఫోన్లను కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సెల్‌ఫోన్లను సద్వినియోగం చేసుకొని విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మండ లంలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

# పాఠశాల నిర్మాణం పూర్తి వినియోగం శూన్యం



## కార్మిక వర్గానికి హక్కులు లేకుండా దేశ చేస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని ఏఐటీయూసీ మహాసభలను విజయవంతం చేయాలి

### మేకల దాసు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి




**మంచిర్యాల, 21,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** కార్మిక వర్గానికి హక్కులు లేకుండా దేశాన్ని నడిపిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు కోరారు. ఏఐటీయూసీ మహాసభలను విజయవంతం చేయాలని, ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా నిర్వహించే 140వ మే డేను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపు నిచ్చారు. మంచిర్యాలలోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి పౌలు, ముస్కే సమ్మయ్యల అధ్యక్షతన జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేకల దాసు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు.నవంబర్ 21 నుంచి 26 వరకు బెంగళూరులో నిర్వహించే ఏఐటీయూసీ జాతీయ మహాసభలకు కార్మికులు భారీగా తరలి రావాలని, అలాగే ఆగస్టు 29 నుండి 31 వరకు కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర మహాసభలను కూడా విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, కలిందర్ ఖాన్, దాగం మల్లేష్, ఇప్పకాయల లింగయ్య, ఎస్‌కే బాజీ సైదా, కొట్టే కిషన్ రావు, జాడి పోషం, నేషనల్ హెల్త్ స్కీమ్ నాయకులు బాపు, మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల ప్రతినిధులు మధు, రాయమల్లు, సివిల్ సప్లయ్ హమాలీ నాయకులు బైరి రాజన్న, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# చలో విద్యుత్ సౌధ...28న సింగరేణి బకాయిల వసూళ్లకై

**చలో విద్యుత్ సౌధకు కార్మిక వర్గం తరలిరావాలి**

**"ప్రజా జ్యోతి" తో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు "మాటామంతి"**




**మంచిర్యాల, 21, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**120 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో కార్మికుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం జరుగుతోందని, ముఖ్యంగా విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలు పెరుగుతున్నాయని జాతీయ కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాతీయ సంఘం సీఐటీయూ అయిన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఈ నెల 28న హైదరాబాద్‌లో"చలో విద్యుత్ సౌధ" కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్మికులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా "ప్రజా జ్యోతి"తో జరిగిన "మాటామంతి"లో పలు కీలక అంశాలను వెల్లడించారు.

**ప్రజా జ్యోతి:** సింగరేణి బకాయిల వసూళ్లకు "చలో విద్యుత్ సౌధ"కు మీ యూనియన్ మాత్రమే పిలుపునిచ్చిందా? అఖిలపక్షంగా కాకుండా ఎందుకు?

**మంద నరసింహారావు:** అలా ఏమీ లేదన్నారు. యూనియన్ తరపున ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, ఇతర సంఘాలు కూడా మద్దతు ఇస్తాయని తెలిపారు. కార్మికులు కష్టపడి సింగరేణిని లాభాల్లోకి తీసుకువచ్చినపుడు గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు, తమ ఆధీనంలోని విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన బకాయిల వసూళ్లలో మాత్రం నిర్లక్ష్యం చూపుతున్నాయని విమర్శించారు.బకాయిల కారణంగా నిధుల కొరత ఏర్పడి కార్మికులకు అవసరమైన సదుపాయాలు కల్పించలేకపోతున్నారని చెప్పారు. వైద్య సదుపాయాలు, క్వార్టర్స్ మరమ్మత్తులు, ఇంటి కిరాయి వంటి అంశాల్లో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బకాయిలు ఉన్న సంస్థలకు బొగ్గు సరఫరా, ఎన్టీపీసీ నుంచి విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని సూచించారు.సింగరేణి లాభాల నుంచి ప్రభుత్వాలు డివిడెండ్లు, సీఎస్ఆర్, డీఎంఎఫ్టీ నిధులు తీసుకుంటున్నప్పటికీ, బకాయిల వసూళ్లపై ఆసక్తి చూపడం లేదన్నారు. బకాయిలు వసూలు చేయకపోతే లాభాలు వచ్చినా ప్రయోజనం ఉండదన్నారు. ప్రస్తుతం యాజమాన్యం ఆర్థిక ఇబ్బందులతో బ్యాంకుల చుట్టూ తిరుగుతోందని తెలిపారు.

**ప్రజా జ్యోతి:** సింగరేణిలో మెడికల్ ఇంవాలిడేషన్ కు సంబందిచిన్ మెడికల్ బోర్డు ఏర్పాటు, వారసులకు ఉద్యోగాల విషయం ఏమైంది?

**మంద నరసింహారావు:** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన మెడికల్ బోర్డు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. దానిని అమలు కాకుండా చేయడానికి కుట్ర జరుగుతోందన్నారు. సింగరేణికి రావాల్సిన బకాయిలు వస్తే కొత్త గనులు ప్రారంభమై వారసులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి అన్నారు .

**ప్రజా జ్యోతి:** బకాయిల కోసం బొగ్గు సరఫరా ఆపాలని మీరు చెబుతున్నారు. అది నష్టమా?..లాభమా ...?

**మంద నరసింహారావు:** అలాంటిదేమీ కాదన్నారు. సింగరేణి బొగ్గుకు మార్కెట్‌లో ఇప్పటికి మంచి డిమాండ్ ఉందని, చెల్లింపులు చేసే వినియోగదారులు ఉన్నారని తెలిపారు. బకాయిల వసూళ్ల కోసం కొంత కఠిన నిర్ణయాలు అవసరమని అన్నారు.

**ప్రజా జ్యోతి:** జేబీసీసీఐ అంశాలపై మీ సూచనలు ఏంటి...?

**మంద నరసింహారావు:** 12వ వేతన ఒప్పంద కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనారోగ్యంతో బాధపడు తున్న కార్మికులను మెడికల్ అన్‌ఫిట్ చేసి, వారి స్థానంలో వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ప్యాకేజీ రూపంలో 25 లక్షల నుంచి 30 లక్షల వరకు ఇవ్వాలనే ప్రతిపాదన చర్చల్లో ఉందన్నారు.

**ప్రజా జ్యోతి:** గుర్తింపు సంఘాల ఎన్నికలు జరుగుతాయా?

**మంద నరసింహారావు:** ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నామని, అది ప్రభుత్వ నిర్ణయమని తెలిపారు.

## శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ మార్నింగ్ వాక్

**సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ**



**మంచిర్యాల, 21 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మంగళవారం ఉదయం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన స్థానికులతో ఆత్మీయంగా ముచ్చటించి వారి సమస్యలను తెలుసు కున్నారు.ప్రజల ఆరోగ్యం పట్ల తన కట్టుబాటును మరోసారి చాటుతూ, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు. యువత క్రీడల వైపు మొగ్గు చూపితే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమని తెలిపారు.స్థానికులు ఎంపీ సరళతను, అందుబాటులో ఉండే నాయకత్వాన్ని ప్రశంసించారు.అనంతరం వంశీకృష్ణ ప్రగతి స్టేడియం సి ఆర్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ ఆడుతూ కొంత సమయం గడిపారు

## నేడు మండలంలో ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన

**ఉట్నూర్, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి )** ఉట్నూర్ మండలంలో బుధవారం ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఇప్పటికే ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉట్నూర్ మండలంలో పర్యటిస్తారని ప్రకటించగా అధికార వర్గాల ద్వారా మంత్రి షెడ్యూల్ ని కూడ ఖరారు చేశారు. మంత్రి ఒక కార్యక్రమంలో పాల్గొని గిరిజనులతో సమస్యలు తెలుసుకోవడం తో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయంలో జరుగుతున్న అడ్డంకులు ఇతర విషయాలు జిల్లా ఇన్చార్జి మంత్రి స్వయంగా తెలుసుకుంటారని కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికే అధికారులు జిల్లా ఇన్చార్జి మంత్రి పర్యటనపై ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది.

## విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించాలి

**ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన పిఓ**



**ఉట్నూర్, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)** ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించాలని పూర్తి డిపిఓ యువరాజు మర్మట అన్నారు ఆయన మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల తో పాటు మండలంలోని నర్సాపూర్( బి) బాలికల శ్రమలతో పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను రికార్డులను పరిశీలించారు. పల్స్ యాప్ నిర్వాణ గురించి ప్రధానోపాధ్యాయులతో అడిగి తెలుసుకోగా నర్సాపూర్ హెచ్ఎం రాథోడ్ ప్రకాష్ పాలసీ నిర్వహణ గురించి పిఓ కు చూపించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు మెనూ ప్రకారంగా భోజన వసతి కల్పించాలని అన్నారు ఆశ్రమ పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఆయన హెచ్ఎంల కోరారు. ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని పిఓ సూచించారు. తరగతి గదిలో విద్యార్థులకు పలు ప్రశ్నలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల హెచ్ఎం రాథోడ్ ప్రకాష్ తో పాటు ఉపాధ్యాయులు వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మశాలీల జనాభా తగ్గించి చూపిన కుల గణనపై ఆగ్రహం

**మంచిర్యాల, 21, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** తెలంగాణలో పద్మశాలీలను రాజకీయంగా, సామాజికంగా అణిచివేసేందుకు పాలకులు కుట్రలు పన్నుతున్నారని, ఆ కుట్రలను తిప్పికొట్టకపోతే పద్మశాలి సమాజ ఉనికి ప్రమాదంలో పడుతుందని మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన తాజా కుల గణన నివేదిక పద్మశాలీలపై వివక్ష పూరితంగా ఉందని, ఈ సర్వే పూర్తిగా తప్పులతో నిండి ఉందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2015లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం రాష్ట్రంలో పద్మశాలీల జనాభా సుమారు 18 లక్షలు ఉండగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన కుల గణనలో 11 లక్షల 79 వేల 031 మందిగా మాత్రమే చూపించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 11 సంవత్సరాల్లో జనాభా పెరగాల్సిన పరిస్థితిలో దాదాపు 6 లక్షల మంది తగ్గినట్లు చూపించడం అన్యాయం అని, ఇది బీసీలలో పద్మశాలీలను రాజకీయంగా, సామాజికంగా వెనక్కు నెట్టే ప్రయత్నమని పేర్కొన్నారు. వాస్తవానికి రాష్ట్రంలో పద్మశాలి జనాభా 30 నుండి 35 లక్షల వరకు ఉందన్నారు. ఈ నేపథ్యంలో తగ్గిన జనాభాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, వారు ఇతర రాష్ట్రాలు లేదా విదేశాలకు వెళ్లిపోయారా లేక మరే ఇతర కారణాలు న్నాయా అన్నది వెల్లడించాలని డిమాండ్ చేశారు. అలాగే పద్మశాలీలకు చెందిన 19 ఉపకులాల గణాంకాలపై ఎలాంటి వివరాలు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని



విమర్శించారు. జనాభాను తక్కువగా చూపించడం ద్వారా పద్మశాలీలకు లభించాల్సిన రాజకీయ ప్రాతినిధ్యం, నిధులు తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా కుల గణనను తిరిగి నిర్వహించా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పద్మశాలి సమాజం ఏకమై సామాజిక న్యాయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక, రాష్ట్ర బీసీ సంఘాల నాయకులు, సంస్థ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు జంజీరల నారాయణ, కార్యదర్శి అడిచర్ల రాజేశం, కోశాధికారి పరిసె శ్రీను, అలాగే జిల్లా నాయకులు బొడ్డున బాపురావు, దేవుల పల్లి రామస్వామి, సత్యనారాయణ, సీహెచ్ రామస్వామి, అశోక్ వేముల, ఎం. రామదాస్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం "జై తెలంగాణ", "జై బీసీ", "జై పద్మశాలి", "జై మార్కండేయ" అంటూ నినాదాలు చేశారు.

# పాఠశాల నిర్మాణం పూర్తి వినియోగం శూన్యం

## అధికారుల నిర్లక్ష్యం చిన్నారుల భవిష్యత్తు చీకటిలో

**జైపూర్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** పిల్లల చదువు కోసం నిర్మించిన పాఠశాల భవనం సిద్ధంగా ఉన్నా ప్రారంభం కాకపోవడం వెనుక పవర్ ప్లాంట్ అధికారుల నిర్లక్ష్యం ప్రధాన కారణమా అన్న అనుమానాలు బలపడుతున్నాయి, జైపూర్ మండలంలో సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ పరిధిలో లక్షల రూపాయలతో నిర్మించిన ఈ పాఠశాల భవనం ఇప్పుడు ఖాళీగా ఉండడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. పెగడపల్లి, గంగిపల్లి ఎల్కంటి, జైపూర్ గ్రామాల ప్రజలు పిల్లల విద్య కోసం ఎదురుచూస్తుంటే ప్లాంట్‌లో ఉన్న అధికారులు మాత్రం ఫైళ్ల పేరుతో కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి, భవనం నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రారంభానికి ముందడుగు పడకపోవడం ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది. పవర్ ప్లాంట్‌లో పని చేసే కార్మికులే ఈ పరిస్థితికి ప్రధాన బలులు అవుతున్నారు. తక్కువ వేతనాలతో ప్రైవేట్ పాఠశాలల్లో చదివించే స్తోమత లేక పిల్లల చదువులను మాన్పించాల్సిన దుస్థితి నెలకొంది, ఒకవైపు పాఠశాల అవసరం అత్యవసరంగా ఉండగా మరోవైపు సిద్ధంగా ఉన్న భవనం వాడుకలోకి రాకపోవడం బాధాకరం. ఈ మేరకు స్థానికులు ప్రశ్నిస్తున్నారు, అధికారులు ఏం చేస్తున్నారు భవనం నిర్మించడం వరకే బాధ్యతా ప్రారంభం చేయడం అవసరం లేదా అని కొందరు అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం మరికొందరి నిర్లక్ష్య



ధోరణి వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపిస్తున్నారు. అనుమతులు, సిబ్బంది నియామకాలు, నిర్వహణ బాధ్యతలపై స్పష్టత లేకపోవడమే ఆలస్యానికి కారణమని చెప్పినా ఇవన్నీ ముందుగానే చూసుకోవాల్సిన విషయాలేనని ప్రజలు అంటున్నారు. ఇది సాదాసీదా ఆలస్యం కాదు స్పష్టమైన నిర్లక్ష్యం అని మండిపడుతున్నారు, ఇప్పటికైనా పవర్ ప్లాంట్ అధికారులు స్పందించి వెంటనే పాఠశాల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఆందోళనల దిశగా అడుగులు వేస్తామని హెచ్చరిస్తున్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన బీజేపీ నాయకులు

**మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై సమీక్ష**



**మంచిర్యాల, 21, ఏప్రిల్ ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షుడు బుస నరసింహ రాములు ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రావును హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంచిర్యాల కార్పొరేషన్, ఇతర జిల్లాలోని మున్సిపాలిటీల ఎన్నికల ఫలితాలపై సమగ్రంగా చర్చించారు. ఆశించిన రీతిలో ఫలితాలు రాకపోవడంపై రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లపై వివరంగా ఆరా తీశారు. మంచిర్యాల జిల్లాలో పార్టీకి మంచి భవిష్యత్ ఉందని పేర్కొన్న ఆయన, రాబోయే రోజుల్లో జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా అహర్నిశలు పనిచేసే నాయకత్వాన్ని గుర్తించి, అందరినీ కలిసికట్టుగా పనిచేసేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పార్టీలో క్రమశిక్షణ కోల్పోయిన నాయకులపై కఠిన వైఖరి అవలంబిస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే మంచిర్యాల జిల్లాకు పర్యటనకు వస్తానని కూడా వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావును శాలువాతో సీనియర్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మున్నా రాజా సిసోడియ, బుస నరసింహ రాములు, కాశెట్టి నాగేశ్వరరావు, తుల మధుసూదన్ రావు, బొలిశెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తిని తీర్చడం అభినందనీయం

**-?దండేపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం**



**దండేపల్లి, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని క్లబ్ జిల్లా చైర్మన్ మాధంశెట్టి మల్లికార్జున్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మేదరి పేట మణికంఠ మెడికల్ వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ దండేపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన క్లబ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో సామాజిక బాధ్యతగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు, వాహనదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు కొండు జనార్దన్, కార్యదర్శి గద్దం రామచందర్, కోశాధికారి కళ్లెం రాజన్న, క్లబ్ సభ్యులు జాబు సుగుణాకర్, ముత్తినేని రమేష్, కర్నె నరేందర్, పోలంపల్లి రామరాజు, బానావత్ ప్రభాకర్, తోట పరంధాం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక(డే -2) నివేదిక

## థీమ్ 2- వెల్ఫేర్ వీక్- మానసిక శ్రేయస్సు

**మంచిర్యాల,21, ఏప్రిల్ ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం “ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలోని విద్యార్థులకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహిత మాట్లాడుతూ, డిగ్రీ పరీక్షలు జరుగుతున్నందున పరీక్షల ఒత్తిడికి లోనవ్వకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మంచి ఆహారం తీసుకోవడం, తగినంత నిద్ర పొందడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు.హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ అల్లాడి శ్రీనివాస్ విద్యార్థులకు వేసవి కాలంలో ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు అనుసరించాల్సిన ఆరోగ్య సూచనలు వివరించారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి సీజనల్ జ్వరాలపై అవగాహన కల్పించి, నివారణ చర్యలను సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహిత,



హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, డాక్టర్ కావ్య శ్రీ (ఇంటర్న్‌షిప్), యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, అంజలి (ఏఎన్ఎమ్)తో పాటు వైద్య బృందం, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని మానసిక ఆరోగ్య యోధుల బృందం ఆధ్వర్యంలో డాక్టర్ పత్తి సునీత, డాక్టర్ ఎం జ్యోతి, బి మనీష నిర్వహించారు. హెల్త్ సూపర్వైజర్ బి లక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ ఎ అరుంధ, విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

# మరణానికి డబుల్ ఎంట్రీ? డెత్ రికార్డులో డబుల్ గేమ్?

**--కార్పొరేషన్ అధికారుల పనితీరు పై అనుమానాలు**



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్21(ప్రజాజ్యోతి)** మరణ ధృవీకరణ పత్రాల జారీలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో తీవ్ర లోపాలు వెలుగులోకి వస్తున్నాయి.ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు మున్సిపాలిటీల నుంచి మరణ ధృవీకరణ పత్రాలు జారీ అయినట్లు బయటపడిన సమాచారం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.ఈ ఘటన పరిపాలనా వ్యవస్థపై అనేక అనుమానాలను రేకెత్తిస్తోంది.జనన--మరణాల నమోదు రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్స్అండ్ డెత్స్ యాక్ట్ 1969 ప్రకారం కట్టుదిట్టమైన నిబంధనలతో నిర్వహించబడుతుంది.ఈ చట్టం ప్రకారం మరణం జరిగిన ప్రదేశంలోనే నమోదు చేయాలి.ఒకసారి నమోదు జరిగిన తర్వాత అదే ఆధారంగా ధృవీకరణ పత్రం జారీ చేయాలి.సాధారణంగా 21 రోజుల్లోపు నమోదు పూర్తి కావాలి. ఆలస్యమైతే సంబంధిత రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవడం తప్పనిసరి,కాని మంచిర్యాల కార్పొరేషన్లో ఈనిబంధనలు పూర్తిగా ఉల్లంఘించబడ్డాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.లభ్యమైన వివరాల ప్రకారం ఒకే వ్యక్తికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఒక మరణ ధృవీకరణ పత్రం జారీ కాగా,అదే వ్యక్తికి పెద్దపల్లి జిల్లా పరిధిలోని మరో మున్సిపాలిటీ నుంచి మరో ధృవీకరణ పత్రం జారీ అయినట్లు తెలిసింది.ఈ రెండు పత్రాల్లో తేదీలు, నమోదు వివరాలు పరస్పరం విరుద్ధంగా ఉండటం గమనార్హం. సాధారణంగా మరణ ధృవీకరణ పత్రం జారీ ప్రక్రియలో హెల్త్ అసిస్టెంట్ ప్రాథమిక విచారణ,సానిటరీ ఇన్‌స్పెక్టర్ ధృవీకరణ, అనంతరం




మున్సిపల్ కమిషనర్ ఆమోదం వంటి దశలు తప్పనిసరిగా ఉండాలి.ఈ ప్రక్రియను పాటించకుండా పత్రాలు జారీ అయ్యాయా? లేక కేవలం పేపర్‌పై మాత్రమే పూర్తి చేసినట్లుగా చూపించారా? అన్నది స్పష్టత రానివిషయంగా మారింది.ఈవ్యవహారంలో అభ్యర్థులు తప్పుడు సమాచారం ఇచ్చారా?లేక అధికారుల నిర్లక్ష్యం కారణమా? లేదా ఒత్తిళ్లకు లోనై పత్రాలు జారీ చేశారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఆలస్యంగా నమోదైన కేసుల్లో రెవెన్యూ అధికారుల ప్రొసీడింగ్స్ తప్పనిసరిగా ఉండాలి.రెండు వేర్వేరు ప్రాంతాల్లో అలాంటి అనుమతులు ఎలా లభించాయి అన్నది కీలక ప్రశ్నగా మారింది.ఇలాంటి ఘటనలు ముఖ్యంగా ఆస్తి వివాదాలు,బీమా మోసాలు,కోర్టు కేసులకు దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ప్రభుత్వ రికార్డుల విశ్వసనీయతపై కూడా ఇది ప్రభావం చూపే అవకాశం ఉంది.ఒకే వ్యక్తికి రెండు మరణ ధృవీకరణ పత్రాలు జారీ కావడం సాధారణ లోపంగా చూడలేము.ఇది వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేసే సంఘటన.ఇప్పటికైనా కార్పొరేషన్ లోని లోపాలపై జిల్లా కలెక్టర్ తో సహా వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ రీజనల్ డైరెక్టర్,సిడిఎంఎ ఉన్నతాధికారులు తక్షణమే ఈ ఘటన పై స్పందించి సమగ్ర విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మున్సిపల్ వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామిళ్ళ మురళి నియామకం

**పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్**



**మంచిర్యాల, 21, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ ( బిఎస్పి) మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామిల్ల మురళిని నియమించారు. బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి కాదాసి రవీందర్, జిల్లా ఈ.సి మెంబర్ నాగుల కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో బహుజన్ సమాజ్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ కు సన్మానం



**జన్నారం,ఏప్రిల్21(ప్రజాజ్యోతి)**జన్నారంలోని ఆదిలాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ ను,ఇంచార్జి మేనేజర్ బోయిడి రాజేష్‌ను మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాధుపాషా ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ వారికి ఎటువంటి సహాయ సహకారాలు అందించడానికి అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్, దేవునిగూడ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,కొమురవెల్లి సందీప్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

## జొన్నలను కొనుగోలు చేయాలి

**-జొన్నల కొనుగోలు సెంటర్లు పెంచండి**

**-జిల్లా ఇన్చార్జ్ మంత్రికి విన్నవించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**



**బోథ్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** ఎకరాకు 20 క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుని కలిసి వినతి పత్రాన్ని సమర్పించినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తెల్ల జొన్నలు విస్తారంగా సాగు చేసిన నేపథ్యంలో అంచనాలకు మించి దిగుబడి వచ్చినట్లుగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు.రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను పెంచాలని కోరినట్లుగా తెలిపారు. దీంతో సమస్యలను సానుకూలంగా స్పందించిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి జిల్లా కలెక్టర్ కి కొనుగోలు సెంటర్ల పెంపుకై ఆదేశాలు జారీ చేస్తూ, ఒక ఎకరానికి 20 క్వింటాళ్లు తీసుకునే విషయం రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి, ఆర్థిక మంత్రి ముఖ్యమంత్రి తో మాట్లాడి పోయిన సంవత్సరాని కంటే ఎక్కువ కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లుగా పేర్కొన్నారు.

# ప్రజా పాలన కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు

## గనులు, కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి

## అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం సెల్‌ఫోన్లు పంపిణీ చేసిన మంత్రి



**మంచిర్యాల, 21, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సెల్‌ఫోన్లను కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సెల్‌ఫోన్లను సద్వినియోగం చేసుకొని విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మండ లంలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 37 మంది లబ్ధిదారులకు చెక్కులు అంద జేశారు. మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతోందన్నారు. ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ప్రజా ధనాన్ని వృథా చేసిందని విమర్శించారు. నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ప్రాజెక్టును సందర్శిం చినట్లు తెలిపారు. బాల్క సుమన్ చేసిన ఆరోపణలను ఖండిస్తూ, నిధులు ఉన్నప్పటికీ అభివృద్ధి ఎందుకు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజలు అభివృద్ధి చేయలేదని తిరస్కరించడంతోనే ఆయన ఓడిపోయారని వ్యాఖ్యానించారు. కేవలం సోషల్ మీడియా ద్వారా అసత్య ఆరోపణలు చేస్తూ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను గెలిచిన తరువాత చెన్నూరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించేందుకు జర్మనీకి చెందిన టామ్ కామ్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఆసక్తి గల యువకులు కార్యాలయంలో నమోదు చేసుకొని విదేశీ ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.

# జిల్లాలో సొనాల ఆదర్శ మండలంగా నిలవాలి

ఎస్పీ అఖిల్ మహాజన్



**సోనాల, ఏప్రిల్ 21 ( ప్రజాజ్యోతి )** అదిలాబాద్ లోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్ ను మంగళవారం మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచ్ బిందుజా సుదీర్ రెడ్డి, ఉప సర్పంచ్ తుల శ్రీకాంత్, యువ నాయకుడు ఈర్ల అభిలాష్ తో కలిసి మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల గురించి ఎస్పీ కి వివరించడం జరిగింది. గ్రామంలో ప్లాస్టిక్ ను నిషేధిస్తూ స్టీల్ ప్లేట్ లను, గ్లాస్ లను ఏర్పాటు చేస్తున్నామని, ఆటో డ్రైవర్ లకు ఇన్సూరెన్స్ చేస్తున్నామని ఎస్పీ కి వివరించడం జరిగింది. మండల కేంద్రంలో పోలీసు స్టేషన్ ఏర్పాటు చెయ్యాలని విన్నవించగా త్వరలో మండల కేంద్రంలో ఔట్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని ఎస్పీ తెలిపారు. అతి త్వరలో గ్రామంలో పర్యటిస్తామని హామీ ఇచ్చా రు. తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని, సొసైటీ చేసే సేవలు ప్రజలకు ఉపయోగ పడేలా ఉన్నాయన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందించాలని అన్నారు. హెల్మెట్ పై అవగాహన కల్పించి హెల్మెట్ లను పంపిణీ చెయ్యా లని ఎస్పీ సూచించగా, సొసైటీ ఆధ్వర్యంలో హెల్మెట్ లను పంపి ణీ చేస్తామని మాజీ ఎంపీపీ ఎస్పీకి తెలుపగా అభినందించారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

దళారులను నమ్మి మోసపోకూడదు. ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**జన్నారం,ఏప్రిల్21(ప్రజాజ్యోతి)** రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకో వాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. జన్నారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించి న ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించా రు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవా లని అన్నా రు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బక్కయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్,వైస్ ఛైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసి ఉల్లా, పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, సర్పంచుల ఫోరం మం డల అధ్యక్షుడు కుదిరె వెంకట్, ప్యాక్స్ ఛైర్మెన్ అల్లంరవి సీని యర్ నాయకులు సయ్యద్ ఇసాక్,మోహన్ రెడ్డి, దుమల్ల రమేష్ ముత్యం సతీష్, దాముక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ కళాకారులకు ధైర్యం ఇవ్వని దరువు జాతర

## 12 ఏళ్లుగా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వాలు




**జన్నారం,ఏప్రిల్21(ప్రజాజ్యోతి)**సాంస్కృతిక సారథిలో ఉద్యోగాల కోసం కళాకారులు గత 12 సంవత్సరాలుగా కలువని అధికారి లేడని, కలువని రాజకీయ నాయకుడు లేడని తెలంగాణ మలిదశ ఉద్యమ ధూమ్ ధాం కళాకారుడు లింగంపల్లి రాజలింగం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూసిన కళాకారులకు ఇప్పటివరకు ఎటువంటి ఉద్యోగం కాదు కదా కనీసం కళాకారుల ఆదుకునేవారే లేరని అన్నారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం, ఈనాడు రేవంత్ ప్రభుత్వం కళాకారులను నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాకారులను ఆదుకోకపోతే కొన్ని వందల మంది కళాకారుల కుటుంబాలు అసువులు బాసే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. సాంస్కృతిక సారదిలో మరిన్ని ఉద్యోగాలు కల్పించి మా నిరుద్యోగ కళాకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారు లు మహంకాళి శారద,ఆకుల నరేష్, అవునూరి సత్యం, కొండూ కూరి రాజు,రాజేశ్వరి,గొనె గోపాల్,మామిడిపెల్లి అశోక్,పాల్గొన్నారు

# స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయాలి

-ఎమ్మెల్యే కు వినతి



**బోథ్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**బోథ్ మండలంలోని కౌఠ (బి) గ్రామంలోని బస్టాండ్ సమీపంలోనీ అంతర్ రాష్ట్ర రహదారిపై స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు అయ్యేలా చూడాలని స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ మహారాష్ట్రాలను అనుసంధానించే ఈ అంతర్ రాష్ట్ర రహదారి గుండా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలను కొనసాగిస్తుండడం తో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి అని ఈ రహదారి పక్కనే ప్రభుత్వ వసతి గృహం, దేవాలయాలు, నివాస ప్రాంతాలు ఉండడం మూలంగా నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం వల్ల వాహనాల వేగం కారణంగా ప్రమాదాల కు గురవుతున్నట్లుగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఇప్పటికే ఈ మార్గంలో చాలాసార్లు ప్రమాదాలు చోటు చేసుకు న్నాయి. ఈ విషయంపై ఇప్పటికే స్వామి వివేకానంద యూత్ సభ్యులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పలితం లేకుం డా పోయిందని ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నరు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని వెంటనే గ్రామంలోని బస్ స్టాండ్ సమీపం లో స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓరుగంటి స్వామి ఉప సర్పంచ్ రమణా రెడ్డి యూత్ సభ్యులు అరవింద్ కుమార్,ప్రవీణ్, రాజు ప్రశాంత్, హరిప్రసాద్,అబ్దుల్ రాహుఫ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**బోథ్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** మండలంలోని ధన్నూర్ బి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధన్నూర్ బి సర్పంచ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రోహిణి వినయ్ రెడ్డి,రాజు చోప్డెలు హాజరయ్యారు.మొదటగా జ్యోతి ప్రజ్వలన గావించి విద్యార్థులు అద్భుతమైన నృత్య ప్రదర్శనతో అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్ మాట్లాడుతూ ఐదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చామన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని రాణించాలన్నారు. సమాజంలో మంచి గుర్తింపు పొందాలన్నా, అమ్మానాన్నల కళలు నెరవేరాలన్నా, చదువొక్కటే మార్గమన్నారు.ఉన్నతమైన చదువులు చదివి భవిష్యత్తులో పేరు ప్రఖ్యాతులు సంపాదించాలన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి.రమేష్ ఉపాధ్యాయులు ఆర్. సవిత,వై.స్వప్న ,మాడ ప్రశాంత్ కుమార్,బి.సారిక,వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గూటికి చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మడి సంజీవ్

**సొంత గూటికి చేరిన గెడం తులసిరాం**

**బజార్ హత్నూర్ మండలంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు**

**రోజు రోజుకూ కాళీ దిశగా కాంగ్రెస్ పార్టీ**



**బజారత్నూర్ ఏప్రిల్ 21,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆదర్శ రైతు, మాజీ మున్నూరుకాపు అధ్యక్షులు బొమ్మడి సంజీవ్ మంగళవారం అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా గెడం తులసిరాం తిరిగి సొంత గూటికి చేరారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... బొమ్మడి సంజీవ్ తన గెలుపు కోసం గతంలో కష్టపడ్డారని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. మళ్ళీ కలిసి పని చేసే రోజులు వచ్చాయని, బజార్ హత్నూర్ మండలంలో కాంగ్రెస్ ఖాళీ దిశగా బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, సర్పంచ్ సాయన్న, ఉప సర్పంచ్ కొంగర్ల రాజన్న, బీఆర్ఎస్ నాయకులు చట్ల వినీల్, తరుణ్, ఇచ్చొడ మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, సర్పంచ్ రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే మజ్జిగ పంపిణీ.



**జన్నారం,ఏప్రిల్21(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలో మంగళవారం రోజున జరిగే వారసంతకు వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు పూర్ణచంద్రరావు(పి.సి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముడుగు ప్రవీణ్ అన్నారు. పి.సి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మూడో వారం కూడా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవికాలం పూర్తి అయ్యేవరకు ప్రతి మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వ్యవస్థాపకుడు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాజుల లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్,పూదరి సత్యనారాయణ తాటికొండ శ్రీనివాస్, తాళ్ల పెల్లి రాజేశ్వర్, యూసుఫ్ బాయ్, పీసీఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేషన్ డే రేపటి పిల్ల ల ఉజ్వల భవిష్యత్తుకు ఇదొ క తొలి అడుగు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 21, (ప్రజా జ్యోతి)**8 వ పోషణ్ పక్వాడా ఉత్స వాల్లో భాగంగా మంగళవారం స్థానిక న్యూ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి జిల్లా కలె క్టర్ రాజర్షిషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వల న చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనం తరం అంగన్ వాడీల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పోషకాహార స్టాల్ లను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదల కోసం సిబ్బంది తీసుకుంటున్న జాగ్రత్తలను అ డిగి తెలుసుకున్న ఆయన, పోషణ్ పక్వాడా ఉద్దేశాలను వివరిస్తున్న తీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్ వాడీ చిన్నా రులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ చిన్న పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని, పోషణ్ పక్వాడా వంటి కార్యక్రమాలు సమాజంలో అవగాహన పెంచడానికి దోహద పడతాయన్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతు న్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అందిస్తున్న సేవలను అభినందించారు. చిన్నారులకు పునాది దశలోనే మంచి అలవాట్లు, సరైన ఆహారం అందించడం ద్వారానే ఆరోగ్యవంత మైన సమాజాన్ని నిర్మించ గల మని పేర్కొన్నారు. నేటి గ్రా డ్యుయేషన్ డే కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇదొక తొలిఅడుగు అని కలెక్ట ర్ వ్యాఖ్యానించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, సెక్టోరల్ అధికారి ప్ర త్యూష, వివిధ ప్రాజెక్టుల సిడి పి ఓ లు, అంగన్‌వాడీ కార్యక ర్తలు, జిల్లా యంత్రాంగం అధి కారులు, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో ‘ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక’ విజయవంతం



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 21 ,( ప్రజాజ్యోతి )** నిర్మల్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ‘ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళిక’ కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో సమర్ధవంతంగా అమలవుతోందన్నారు. వివిధ శాఖల అధికారులు తమ తమ విభాగాల పరిధిలో చేపట్టిన పనుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారని చెప్పారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పంచాయతీ, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించామని, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించామన్నారు.రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన ‘అరైవ్ అలైవ్’ వారోత్సవాలు కూడా విజయవంతంగా సాగాయని పేర్కొన్నారు. నిర్దేశిత ప్రణాళిక ప్రకారం అన్ని కార్యక్రమాలను సమయానికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇప్పటివరకు నిర్వహించిన అన్ని కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొనడం సంతోషకరమని, రానున్న రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో 99 రోజుల ప్రత్యేక ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, డీపీఓ శ్రీనివాస్, ఆర్టిఓ ర్గాప్రసాద్, వైద్య శాఖ అధికారి సౌమ్య, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మంగారి కళ్యాణం



బోథ్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)బోథ్ మండలంలోని కన్గుట్ట గ్రామంలో మంగళవారం బ్రహ్మంగారి కళ్యాణం కన్నుల పండుగ గా జరిగింది. వేద పండితులు నమలికొండ సంతోష్ కుమార్ శర్మ, సుజయ్ కుమార్ శర్మ ల ఆధ్వర్యంలో పుణ్యాహవాచనం, గణపతి, గౌరీ పూజా స్వామి వారి కి పంచామృత అభిశేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళ్యాణం నిర్వహించారు. తదనంతరం ఆహ్వానిత దేవతల హోమం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రిమ్స్ లో గర్భిణీ స్త్రీల కోసం అత్యాధునిక వైద్య పరికరాలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 21,( ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ రిమ్స్ లో గర్భిణీ స్త్రీల కోసం ఆధ్యాత్మిక వైద్య పరికరాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షాతెలిపా రు.అత్యాధునిక వైద్య పరిక రాలు అందుబాటులోకి రావ డంతో వైద్యసేవలు మరింత మెరుగు పడతాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం రిమ్స్ ఆసుపత్రి లో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఖానా పూర్ శాసన సభ్యులు వెడ్మ భొజ్జు పటేల్, మునిసిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అత్యాధునిక సి.టి.జి యంత్రాలను, ఇతర వైద్య పరికరాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రసూతి విభాగంలో గర్భిణీ స్త్రీలకు మ రింత మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు గాను, అభి వృద్ధి కమిటీ నిధులతో కొను గోలు చేయడం జరిగిందని తెలిపారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, అ త్యాధునిక సి.టి.జి యంత్రాలను, ఇతర వైద్య పరికరాలను అందుబా టులోకి తీసుకురావడం వల్ల తల్లి, బిడ్డల ఆరోగ్య స్థితి గతు లను మరింత ఖచ్చిత త్వంతో పర్యవేక్షించే అవకాశం కలుగు తుందని తెలిపారు.అంతకు ముందు రిమ్స్ సమావేశ మం దిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్ష తన జరిగిన రిమ్స్ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆసుప త్రిలో ప్రస్తుతం ఉన్న సౌకర్యా లు, ఇంకా మెరుగు పరచవల సిన వసతులపైసు దీర్ఘంగా చర్చించారు. ఆసుపత్రి అభి వృద్ధికి సంబంధించి కమిటీ సభ్యుల నుంచి 6 కోట్ల 33 లక్షల ప్రతిపాదనలకు ఆమో దం తెలిపారు. ఈ కార్య క్ర మంలో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దీప క్ పుష్కర్, వివిధ విభాగాల అధిపతులు, రిమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**-తడిసిన జొన్నలను పరిశీలించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



బోథ్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) బోథ్ మండలంలోని ధన్నూర్ గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షం కారణంగా తడిసిన జొన్న కుప్పలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. అలాగే రైతులు అధైర్య పడవద్దని భరోసాను కల్పించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపో వడంతోనే రైతులు నష్టపోతున్నారని అన్నారు. అకాల వర్షం కారణంగా తడిసిన ప్రతీ గింజను ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలి ఎంపీ ఓ చిక్కియాల రత్నాకర్ రావు




ఖానాపూర్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి ) ఖానాపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను సకాలంలో చెల్లించి సహకరించాలని మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు ప్రకటనలో కోరారు ఈ మేరకు అవిశ్రాంతంగా పేరుకుపోయిన బకాయిలను వసూలు చేసేందుకు మండలం లోని గోసంపల్లి గ్రామపంచాయతీలో ఇతర పంచాయతీల కార్యదర్శి లో అంత కలిసి ముక్కుమడిగా వసూలు చేసేందుకు చర్యలు తీసుకున్నా మన్నారు ప్రజలు ప్రభుత్వం పంచాయతీ విధిస్తున్న ఇంటి పన్ను తూచా తప్పకుండా చెల్లించినప్పుడే గ్రామాల అభివృద్ధి కలుగుతుందని రత్నాకర్ రావు అన్నారు గోసంపల్లిలో వివిధ పంచాయతీల కార్యదర్శి ముక్కుమ్మడిగా వసూళ్లను దాడిగా కాకుండా బకాయి పడ్డ రుసుములను వసూలుకు వినియోగించుకుంటున్నామన్న విషయాన్ని ఆయా గ్రామాల ప్రజలు గోసం పల్లి వాసులు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు ఎప్పటికప్పుడు ఇంటి పన్నుల బకాయిలు చెల్లించుకుంటే ప్రభుత్వం తరపున వచ్చే లబ్ధిని ప్రజలు పొందుతారని ఇంటి యజమానులు గమనించాలని ఎంపీ వో రత్నాకర్ రావు కోరారు కోరారు

## ఉపాధి హామీ పనులు చేసిన వార్డు సభ్యులు



ఉట్నూర్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) ఉట్నూర్ మండలం లోని నాగ పూర్ పంచాయతీకి చెందిన ఇద్దరు వార్డు మెంబర్లు పూదరి సునీత, రాజన్న తో పాటు బిజెపి ఓబీసీ మండల అధ్యక్షులు ఇప్ప మధుకర్‌లు మంగ ళవారం ఉపాధిహామీ పనులకు వెళ్లి పనులు చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు కల్పిస్తుంది జాతీయ ఉపాధి హామీ పథకంతో ఉపాధి కలుగుతుందని తాము కూడా ప్రజలకు సేవలు అందిస్తూ స్వయం ఉపాధి కోసం ఉపాధి కూలి పనులు చేస్తున్నట్లు వారు తెలిపారు. మంచి కలుగు తుందని వారు తెలిపారు. ఉపాధి హామీ పథకం ఎంతో దోహద పడుతుందని వారి తెలిపారు. వారు ఉపాధి హామీ పనులకు వెళ్తూ ఉపాధి కోసం పనులు చేసే తప్పు లేదని ఆదర్శంగా నిలుస్తున్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణ స్థల పరిశీలన



బోథ్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)మండలంలోని ధన్నూర్ బి గ్రా మంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన విద్యుత్ సబ్ స్టేషన్ స్థ లాన్ని మంగళవారం జిల్లా విద్యుత్ అధికారి శేషరావు డిఈ ఏడి లతో కలిసి పరిశీలించారు. వీరితో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం



ఖానాపూర్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి ) నిర్మల్ జిల్లా లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత 2026 27 లయన్టిక్ సంవత్స రానికి నూతన కార్యవర్గం మంగళవారం ఏర్పడింది దీనికి అధ్యక్షులుగా లయన్ కొడ గంటి సన్నిధి కుమార్ కార్యద ర్శిగా రాచమల్ల రాజశేఖర్ కో శాధికారిగా కీసర రామచందర్లు ఎన్నికైనట్లు హాలో ప్రకటించారు ఈ కార్యవర్గం సంవత్సరం పాటు పలు స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాల్గొని సేవలందించాలని పలువురు కోరారు

## హైమాస్ లైట్ ఏర్పాటు




బోథ్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)మండలంలోని దన్నూర్ బి గ్రామంలో మంగళవారం వాగు వద్దన ఉన్న మహనీయుల వేదిక వద్ద హైమాస్ లైట్ ను సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ గ్రామ అభివృద్ధి తన ప్రధాన ప్రథమ ధ్యేయమని పేర్కొన్నారు. ముఖ్యంగా వెలుగులను ఏర్పాటు చేయడం మూలంగా అసాంఘిక కార్యకలాపాలు అరికట్టబడతాయని అలాగే భద్రత పరంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అంతే కాకుండా వర్షాకాల రాత్రి సమయంలోప్రజలకు ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. వెలుతురును ఏర్పా టు చేయడం పట్ల గ్రామస్తులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

## ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్లను సన్మానించిన హిందూ ఉత్సవ సమితి



ఖానాపూర్ ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి ) ఖానాపూర్ మున్సిపాలిటీలో స్పష్టమైన మెజార్టీ లేకుండా వాయిదా పడుతూ నిలిచిపోయి ఇటీవల బీజేపీ టిఆర్ఎస్ కలయికతో నూతనంగా పదవి బాధ్యతలను చేపట్టిన బిజెపి పార్టీ అంకం మౌనిక చైర్మన్ స్థానాన్ని అధిష్టించిన సందర్భంగా అంకం మౌనిక మహేందర్ దంపతులను ఖానాపూర్ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్ర రాజ్యం సురేష్ అధ్యక్షతన జరిగిన ఒక సమావేశంలో ఘనంగా సన్మానించారు రానున్న రోజుల్లో బిజెపి బలోపేతం కావాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు సీనియర్ న్యాయవాది మంత్ర రాజ్యం సురేష్ ప్రధాన కార్యదర్శి శెట్టి శ్యామ్ మోహన్ రావు కోశాధికారి కరిపే శ్రీనివాస్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు గౌరీకర్ రాజు బీసీ రమేష్, సాంస్కృతిక కార్యదర్శి తుమ్మనపల్లి లక్ష్మణ్ ప్రచార కార్యదర్శి చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి జోగు రాజేశ్వర్ గట్టు రాజేశ్వర్ బిజెపి సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్, కౌన్సిలర్లు గుమ్ముల అశోక్ బొప్పారపు సత్యవతి బండి పెల్లి ప్రకాష్ బిజెపి నాయకులు పడాల రాజశేఖర్,సందుపట్ల శ్రావణ్ హిందూ ఉత్సవ సమితి సభ్యులు తోట హనుమంతు వాసవి క్లబ్ గవర్నర్ మహాజన్ జితేందర్ గుప్తా ఎస్.టి.డి రాజేశ్వర్, షికారి లోకేష్ తదితరులు పాల్గొన్నారు మంత్ర రాజ్యం సురేష్ మాట్లాడుతూ స్థానికంగా హిందువుల పండుగలను నిర్వహించే సమయంలో తమకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు

## పీఎం శ్రీ జడ్పీ హెచ్ ఎస్ బేల అక్షర ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**బడి బాట' కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ**

**ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడమే లక్ష్యం**



ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 21, (ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థుల నమోదును పెంచి, ప్రభుత్వ విద్యను మరింత బలోపే తం చేయడమే లక్ష్యంగా చేప ట్టిన 'బడి బాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు నిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం లో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి ఆ యన ఈ కార్యక్రమానికి సం బంధించిన వాల్ పోస్టర్లను ఆ విష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అందుకోవడం ద్వారా భవిష్య త్తులో ఉన్నత స్థాయికి చేరుకో వచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నైపుణ్యాధా రిత బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేస్తాయని తెలి పారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్ఎస్ చిత్రు, ఉపా ధ్యాయులు కృష్ణ కుమార్, సంజయ్, ఏలీయా భాస్కర్, స్వామి, బాబన్న, నితిన్, సంజీవ్ రెడ్డి, దేవిదాస్ లక్ష్మణ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో విద్యార్థులను విజేతలుగా నిలిపాము

**16వ వార్షికోత్సవంలో పలువురి ప్రశంస**



ఖానాపూర్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి ) అన్ని రంగాల్లో విద్యార్థులను విజేతలుగా నిలిపామని నిర్మల్ జిల్లా ఖానాపూర్ లోని విజేత పాఠశాల 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు అతిథులు అన్నారు ఎల్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖానాపూర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్, మస్కాపూర్ సర్పంచ్ దొనికెన లక్ష్మి మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యా సంవత్సరం నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారన్నారు. విద్యార్థినిలు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు. ఆద్యాంతం విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ ఇతరత్రా సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఆటపాటలతో సాగినకరాటే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విజేత పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడు తూ విద్యతోపాటు సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోము ఖాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. విజేత పాఠశాలలో చదివిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడంతోపాటు, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందజేత విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి అన్ని అంశాలపై అవగాహన పెంపొందించాలని విజేత పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. 2025 26 విద్యా సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేసి, పై తరగతిలో ప్రవేశం కల్పిస్తున్నామని తెలిపారు. గ్రాడ్యుయేషన్ దినోత్సవం వేడుకలతో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుందని వివరించారు. విజేత పాఠశాల 16వ వార్షికోత్సవంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంక మౌనిక మహేందర్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ డిసిసి అధ్యక్షుడు రాజుర సత్యం, ఖానాపూర్ బార్ సోసియేషన్ అధ్యక్షులుమట్టేరి రాజశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షోయాబ్ హుస్సేన్ న్యాయ వాదులు వెంకట్ మహేంద్ర బాసెట్టి శివ, పదవ వార్డ్ నాయకులు ప్రకాష్ మాజీ కౌన్సిలర్ షబ్బీర్ పాషా, పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ ,ప్రిన్సిపాల్ కృష్ణవేణి లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి



**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఇచ్చోడ, ఏప్రిల్ 21, (ప్రజా జ్యోతి)ప్రభుత్వ పాఠశాలల్లో చదు వు కుంటున్న విద్యార్థులు మంచి ఉన్నత విద్యను అభ్యసించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రా జర్షి షా పిలుపు నిచ్చారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల వి ద్యాలయం (కేజీబీవీ)లో మంగళవారం నిర్వహించిన టెలి స్కోప్ ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, చిన్నతనం నుంచే విద్యార్థులు శాస్త్రీయ దృక్ప థాన్ని అలవర్చుకుని భవిష్య త్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఖ గోళ శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ టెలిస్కోపులను అందజేస్తోందని తెలిపారు. పుస్తకాలకే పరిమితం కాకుండా, టెలిస్కోపుల ద్వారా అంతరి క్షంలోని గ్రహాలు, నక్షత్రా లను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నా రు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోదాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో ఇటువంటి ఆధునిక పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. సైన్స్ అనేది కేవలం పాఠం కాదని, అది ఒక అన్వేషణ ప్రక్రియ అని పేర్కొంటూ, ప్రతి విషయాన్ని ప్రశ్నిస్తూ నేర్చుకో వాలని విద్యార్థులకు సూచిం చారు. జిల్లాలోని ప్రభుత్వ పా ఠశాలల్లో మౌలిక వసతులతో పాటు ఆధునిక విద్యా పరిక రాల కల్పనకు కృషి చేస్తు న్నా మని తెలిపారు. అనంతరం కలెక్టర్ స్వయంగా టెలిస్కోప్ వినియోగంపై విద్యార్థులకు అ వగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు టెలి స్కోప్ లు, సర్టిఫికెట్లను కలెక్ట ర్ అందజేశారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ రాజేశ్వర్, కేజీ బివి ప్రత్యేక అధికారి మల్లిక, అధికారులు, ప్రజా ప్రతిని ధులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊర కుక్కల దాడిలో 11 గొర్రెల హతం 1,లక్ష 50,వెలనష్టం బోరుమన్న యజమాని





ఖానాపూర్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) ఖానా పూర్ మండలంలోని తర్లపాడు గ్రామంలో ఊర కుక్కల దాడి వల్ల 11 గొర్రెలను గాయపరిచి చంపిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది గొర్రెల యజమాని అప్పుల రాజన్న కొట్టంలోకి ఉరక్కులు చేరి దాడి చేశాయని తమకు లక్ష యాభై వేల రూపాయల నష్టం జరిగిందని గొర్రెల యజమాని రోదించారు ఈ మధ్యకాలంలో కోతుల వికృత చర్యలు దాడులతో పాటు ఊర కుక్కల దాడి కి అనేక రకాల కష్టనష్టాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు కోతులు కుక్కలు ఊర్లో నానబీభత్సం చేసి ఇంట్లో వస్తువులతో పాటు మనుషుల్ని గాయపరిచి భయభ్రాంతులకు గురిచేస్తున్న సంబంధిత పాలకులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు కేవలం తర్లపాడు గ్రామమే కాకుండా ప్రతి గ్రామాల్లో తాండాలతో పాటు ఖానాపూర్ మున్సిపాలిటీ పట్టణంలోని 12 వార్డుల్లో విపరీతమైన కోతులు చర్యలు వికృతమై ఊర కుక్కల బీభత్సం పెరిగిపోయి అనేక రకాల నష్టాలు కలుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఊర కుక్కల కోతుల బెడదను తీర్చడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# వర్షపు నీటి నిల్వ సమస్యలు అధికారులు సమన్వయంతో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో నీటి నిల్వ సమస్యలపై అధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షిషా క్షేత్రస్థాయి పరిశీలన**



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 21, (ప్రజా జ్యోతి)** జిల్లాలోని పలు మండలాల్లో వర్షపునీరు నిలిచిపోవడం వల్ల తలెత్తుతున్న సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం నేరడిగొండ, ఇచ్చోడ, గుడిహ త్నూర్ మండలాల్లోని పలువ రద నీటి నిల్వల బ్లాక్ స్పాట్ లను ఉన్నతాధికారులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వ హించి, నివారణకు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అధికా రులకు దిశానిర్దేశం చేశారు.ముందుగా నేరెడిగొండ మండ లంలోని కిష్టాపూర్ వే బ్రిడ్జి నీ కలెక్టర్ పరిశీలించి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు క లుగకుండా, అవసరమైన మార్పులు చేసి తగిన చర్యలు తీ సుకోవాలని సూచించారు.అనంతరం ఇచ్చోడ మండలం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న కాలువ నిర్మాణాన్ని, గత వర్షాకాలంలో వర్షపు నీరు భారీగా వచ్చిచే రుతున్నట్లు గుర్తించి, దానికి అవసరమైన పరిష్కార మార్గా లను అధికారులతో చర్చించా రు.అనంతరం గుడిహత్నూర్ మండలంలోని మన్నూర్ గ్రామ పరిధిలో గల ఎస్సీ సాం ఘిక సంక్షేమ హాస్టల్‌ను అధికారులు తనిఖీ చేసి, హాస్టల్ ఆవరణలోకి నీరు చేరడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ సమస్యకు ప్రధాన కారణ మైన డ్రైనేజీ వ్యవస్థను మె రుగుపరచాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో డిపిఒ రమేష్, డిఎల్పిఒ ఫణిందర్, పంచాయితీ రాజ్ ఈ ఈ శివరాం, ట్రైబల్ ఈ ఈ తా నాజీ, జిల్లా ఎస్సీ అభివృద్ధి సంక్షేమ అధికారి సునీత, తహసీల్దార్లు కలిమ్, ఇమ్రాన్ ఖా న్, కవిత, ఎంపిడిఓలు రవీందర్, శేఖర్, డిప్యూటీ ఈ ఈ రాజేష్, కేవిఎఆర్, జాతీయ రహదారి విభాగం ప్రతినిధులు శాలిని, సుకుమార్, సోమా నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉట్నూరులో 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రా మ్'

**ప్రారంభించనున్న మంత్రి జూపల్లి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 21, (ప్రజా జ్యోతి)** ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్ నేడు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమ ను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండ లం గోండు గూడలో బుధవారం 6 గంటలకు జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. గతంలో ఉట్నూరు మండలం కుమ్మరి కుంటలో పర్యటించిన సంద ర్భంలో, అక్కడి ఆదివాసీలతో ముచ్చటించిన మంత్రి "మిమ్మల్ని హైదరాబాద్‌కు తీసుకెళ్లి, అక్కడి అభివృద్ధిని, చారిత్రక కట్టడాలను చూపిస్తాను" అని హామీ ఇచ్చారు. తన ఆలోచ నల నుంచి పుట్టిన వినూత్న కార్యక్రమానికి 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' పే రుతో కార్యరూపం దాల్చనుంది. బుధవారం ఉదయం 6 గం టలకు ఉట్నూరు మండలం గొండుగూడలో జెండా ఊపి ఈ విజ్ఞాన యాత్రను మంత్రి జూపల్లి స్వయంగా లాంఛనంగా ప్రారంభించనున్నారు. కేవలం పర్యాటక ప్రదేశాలను చూ డటమే కాకుండా, ఆదివాసీలు ప్రపంచ పోకడలను, ఆధు నిక అభివృద్ధిని, చారిత్రక వా రసత్వాన్ని దగ్గరగా గమనించాలన్నది మంత్రి జూపల్లి కృ ష్ణారావు ప్రధాన సంకల్పం. ఉట్నూరు ప్రాంతానికి చెందిన సుమారు 650 మంది ఆదివా సీలు హైదరాబాద్ ను సంద ర్శించనున్నారు. రివర్స్ టూరి జంలో భాగంగా ఆదివాసీల సంస్కృతికి – నగర నాగరికత కు మధ్య వారధిని నిర్మించాలన్న ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**నేటి నుంచి 26 వరకు మొద టి విడత పర్యటన**

ఈ విజ్ఞాన యాత్రను మొత్తం మూడు విడతలుగా రూపకల్పన చేశారు. ఏప్రిల్ 22 నుం చి 26 వరకు సాగే ఈ పర్యట నలో ఒక్కో బ్యాచ్ కు 200 నుండి 250 మంది చొప్పున మూడు బ్యాచ్‌లుగా హైదరాబాద్ ను సందర్శిస్తారు. వీరి సౌకర్యార్థం మంత్రి ఆదేశాల మేరకు 5 ప్రత్యేక ఏసీ బస్సులను పర్యాటక శాఖ సిద్ధం చేసింది.

**సందర్శించే ప్రాంతాలు ఇవే**

హైద రాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం, చార్మినార్, గోల్కొండ కోట, తారామతి బరాదరి, లుంబినీ పార్క్, శి ల్పారామం వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలను వీరు సం దర్శించనున్నారు. ఆదివాసీ అ తిథిలకు బస, భోజన వసతు లలో ఎటువంటి లోటు రాకుం డా చూడాలని ఇప్పటికే మం త్రి అధికారులను ఆదేశించా రు. చారిత్రక కట్టడం తారామ తి బరాదరిలో వీరికి బస ఏ ర్పాటు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి ...



**తాండూర్ ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి** తాండూరు మండలం రేచినీ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కరుణశ్రీ (50)అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం బెల్లంపల్లిలోని ఫంక్షన్ వేడుకల్లో పాల్గొని తిరుగు ప్రయాణంలో తాండూర్ ఐ .బి కి కారులో వస్తుండగా అర్ధరాత్రి 11 గంటలకు కారు అదుపుతప్పి బోర్లా పడింది. ఈ ఘటనలో మహిళ అక్కడికక్కడే మృతి చెందగా కారులో ఉన్న డ్రైవర్ సంతోష్ తో పాటు మరో ముగ్గురికి స్వల్పంగా గాయాలయ్యాయి. ఈ మేరకు తాండూర్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చెరువుల మరమ్మతులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మండల కేంద్రంలో 14 లక్షలతో ఊర చెరువు మరమ్మతులు 8లక్షలతో పులి చెరువు మరమ్మతులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం రోజున శంకుస్థాపన చేశారు. చెరువుల మరమ్మత్తుల నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి గ్రామ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామంలో మార్కండేయ స్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా మహేశ్వర్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్, గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, మండల బీజేపీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌లో హిందూ సమ్మేళనం.. ఏర్పాట్లు ముమ్మరం

**24న ప్రేమల గార్డెన్ వేదికగా ఆధ్యాత్మిక సమ్మేళనం**




**ఆసిఫాబాద్,ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** ఈ నెల 24న శుక్రవారం సాయంత్రం 4 గంటలకు స్థానిక ప్రేమల గార్డెన్‌లో హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు భోనగిరి సతీష్‌బాబు తెలిపారు. మంగళవారం ఆసిఫాబాద్ మండలంలో హిందూ సమ్మేళన బ్యానర్లను ఆవిష్కరించారు. ఆసిఫాబాద్ రాజంపేట సర్పంచ్ బుర్స పోచయ్య బ్యానర్ ఆవిష్కరించి మాట్లాడుతూ.. హిందూ బంధువులంతా కుటుంబసమేతంగా అత్యధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామాఖ్య దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ శ్రీ శ్రీ భవానీ స్వామీజీ విచ్చేసి హిందూ ధర్మం గొప్పదనం, కుటుంబ విలువలు, ఆధ్యాత్మికతపై ప్రవచనాలు అందిస్తారని తెలిపారు. ప్రధాన వక్తగా సామాజిక కార్యకర్త, హిందూ ఆక్టివిస్ట్ శ్రీ సౌమిత్రి లక్షణాచార్య హాజరవుతారని సమితి అధ్యక్షుడు సతీష్‌బాబు వెల్లడించారు. గుండి, గోవింద్‌పూర్ ఇన్‌ఛార్జి కాంద్రే విశాల్ ఆయా గ్రామాల్లో బ్యానర్లు, కరపత్రాలు ఆవిష్కరించి గ్రామస్థులంతా కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. గోవింద్‌పూర్ సర్పంచ్ కూరటకార్ లక్ష్మి మాట్లాడుతూ తమ గ్రామం నుంచి 500 మంది వరకు సమ్మేళనానికి తీసుకొస్తామని తెలిపారు. బూరుగూడ గ్రామ పంచాయితీలో సర్పంచ్ మెకర్తి సంగీత, లక్ష్మణ్ ఆధ్వర్యంలో బ్యానర్, కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూరటకార్ చరణ్, గ్రామ పటేల్ మారుతి, రాజ్‌కుమార్, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బొగ్గు అమ్మకం విధానంలో ప్రభుత్వ సంస్థలు సత్తా చాటాలి

కోల్ ఎక్స్చేంజ్ అమ్మకం విధానంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ తక్కువ ధరకు బొగ్గు విక్రయించి మార్కెట్లో నిలదొక్కుకోవాలి
దేశవ్యాప్త బొగ్గు గనుల పనితీరుపై సమీక్షలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సూచనలు
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి





**మంచిర్యాల, 21 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**భారతదేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళు తున్న నేపథ్యంలో ప్రతీ ప్రభుత్వ సంస్థ కూడా బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పోటీ మార్కెట్లో నిలదొక్కుకునేలా కృషి చేయాలని, సింగరేణి సంస్థ కూడా ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని, నాణ్యతా ప్రమాణాలు పెంచుకొని ముందుకు సాగాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం న్యూఢిల్లీ నుంచి ఆయన దేశవ్యాప్త బొగ్గు కంపెనీల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బొగ్గు వినియోగదారులు తమకు నచ్చిన చోట నచ్చిన గ్రేడు బొగ్గును పొందే విధంగా నేషనల్ కోల్ ఎక్స్చేంజ్ ద్వారా బొగ్గు అమ్మకపు విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని, కనుక ప్రభుత్వ సంస్థలు పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి బొగ్గు నాణ్యతను పాటించడం అత్యవసరమన్నారు. ఉత్పత్తి వ్యయం తగ్గించుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, తద్వారా తమ బొగ్గు మార్కెట్లను కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థపై కూడా సమీక్షిస్తూ, నేటి పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి సింగరేణి సంస్థ నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అందించేందుకు కృషి చేయాలని, అలాగే కొత్త గనులను చేపడుతూ నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సమీక్షలో పాల్గొన్న సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ఈ ఏడాది ఐదు కొత్త ఓపెన్ కాస్ట్ గనుల ప్రారంభానికి అవసరమైన అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఇల్లందులోని జేకే ఓసీ, మణుగూరు ఓపెన్ కాస్ట్ ఎక్స్టెన్షన్, రామగుండం ఓపెన్ కాస్ట్-1 ఫేజ్-3, గోలేటి ఓసీ, ఆర్కే ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయన్నారు. వీటికి అటవీ, పర్యావరణ శాఖల అనుమతులు అవసరమై ఉన్నాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ వినియోగదారులకు మరింత నాణ్యమైన బొగ్గును అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎండాకాలంలో బొగ్గు నిల్వలు లేకుండా రవాణా పెంచుతున్నట్లు వివరించారు. కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ (సీఏ) భూమి అందుబాటులో లేకపోవడంతో కొత్త గనులను త్వరగా ప్రారంభించేందుకు సింగరేణి సంస్థకు సీపీఎస్యూ హోదా అవసరమని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి భవన్ నుంచి సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె. వెంకటేశ్వర్లు (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), తిరుమలరావు (ఈ అండ్ ఎం), ఈడీ (కోల్ మూవ్మెంట్) బి. వెంకన్న, జీఎం (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోని విద్యార్థులకు భవిష్యత్తు

బేల జెడ్పి.ఎస్.ఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ టౌన్,ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి )** అదిలాబాద్ జిల్లా, బేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బడిబాట కార్యక్రమం కు మంగళవారం కలెక్టర్ రాజర్షి హాజరై దీనికి సంబంధించి రూపొందించిన గోడ పోస్టర్ ను అదనపు కలెక్టర్ రాజేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము కృష్ణ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి అందరు కృషి చేయాలని, విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని, ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ పరిజ్ఞానం, యోగా, క్రీడలు, విజ్ఞాన శాస్త్ర పరిజ్ఞాన, మరి ఎన్నో సదుపాయాలు ఉన్నాయని వీటిని ప్రతి విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు నాణ్యమైన బోధన బోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజయ్ భాస్కర్, ఏలియా, స్వామి, నితిన్ కుమార్,బాబన్న, సంజీవరెడ్డి, సుగుణాక ,రాకేష్, దేవదాస్, ప్రేమ్ సింగ్, తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్పంచుల సమావేశం రచ్చరచ్చ

## నేతల వాగ్వాదంతో మంత్రి వెనుదిరుగు

**జైపూర్, ఏప్రిల్ 21:** ప్రజా జ్యోతి జైపూర్ మండల కేంద్రంలోని సాగర్ రావు బిల్డింగ్లో మంగళవారం నిర్వహించిన మండల సర్పంచుల సమావేశం ఉద్రిక్త వాతావరణంలో ముగిసింది,రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి సర్పంచులతో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశం, కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన వాగ్వాదంతో అర్థాంతరంగా రద్దయింది.సమావేశానికి మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ప్రారంభంలో అభివృద్ధి అంశాలపై చర్చ సాగుతుండగా,ఓ లీడర్ ని ఎవరు పట్టించుకోవడం లేదని తన ఉనికిని ఎలాగైనా చాటుకునేందుకు ప్రయత్నించడంతో వాతావరణం ఉద్రిక్తంగా మారింది,ఈ క్రమంలో ఒక లీడర్ తో పాటు మరో లీడర్ ల మధ్య మాటల యుద్ధం నేరుగా మంత్రి సమక్షంలోనే చోటుచేసుకుంది. ఇద్దరి మధ్య వాగ్వాదం తీవ్రరూపం దాల్చడంతో సమావేశం గందరగోళంగా మారింది,పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో మంత్రి వివేక్ వెంకటస్వామి అసంతృప్తిని వ్యక్తం చేస్తూ సమావేశాన్ని మధ్యలోనే రద్దు చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ సంఘటనతో అక్కడికి వచ్చిన సర్పంచులు, నాయకులు అసహనానికి గురయ్యారు. అభివృద్ధి అంశాలపై చర్చించాల్సిన కీలక సమావేశం రాజకీయ వర్గాల అంతర్గత విభేదాల కారణంగా విఫలమైందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ పార్టీ లోపలి విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. మండల స్థాయిలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తోందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడకపోయినా, మంత్రి అసంతృప్తిగా వెళ్లిపోవడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# అగ్ని భద్రతపై అవగాహనతో ప్రమాదాలకు చెక్

ఉద్యోగులకు ప్రాక్టికల్ డెమోతో శిక్షణ



**జైపూర్ ఏప్రిల్ 21** ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని అగ్నిమాపక కేంద్రంలో జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్టిపిపి జీఎంగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జీఎం పిసిఎస్ ఓ అండ్ ఎం ఎం. మదన్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లాంటులో ప్రతి ఉద్యోగి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాల ద్వారా ఉద్యోగులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపొందించి, ప్రమాదాలను నివారించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల్లో కూడా అగ్ని భద్రతపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. అనంతరం అగ్నిమాపక బృందం వివిధ రకాల అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ, వాటిని ఎలా నివారించాలో ప్రదర్శనలు నిర్వహించింది,ముఖ్యంగా ఆయిల్, గ్యాస్ గృహాలలో వాడే ఎల్పీజీ గ్యాస్ మంటలను భయపడకుండా ఎలా నియంత్రించాలో డెమో ద్వారా వివరించారు,ట్రై కలర్ వాటర్ డెమో, వాటర్ బ్రాంచ్ డెమో నిర్వహించడంతో పాటు ఫైర్ ఎక్స్టింగ్విషర్ల వినియోగం, ప్రమాద సమయంలో రక్షణ చర్యలపై ఉద్యోగులకు ప్రాక్టికల్ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి పిట్ సెక్రటరీ సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతులు, పవర్ మెక్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్,డిజీఎం ఫైనాన్స్ బి. శ్రీధర్, డిజీఎం సి అండ్ ఐ శివ ప్రసాద్,డిజీఎం మహేందర్, డిజీఎం జనగామ శ్రీనివాస్, డిజీఎం (పర్సనల్)కిరణ్ బాబు, ప్లాంట్ సేఫ్టీ అధికారి పులి సురేష్, పవర్ మెక్ సేఫ్టీ ఇంచార్జి ఐ. శ్రవణ కుమార్, ఫైర్ సేఫ్టీ అధికారి రమేష్ కుమార్ యాదవ్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతం, అన్నప్రాశన వేడుకలు

**పిల్లల తల్లులకు సామూహిక సీమంతం.. చిన్నారులకు అన్నప్రాశన**



**కెరమెరి ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి** రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-2లో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సీమంతం, అన్నప్రాశన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ పర్యవేక్షణలో గర్భిణులు పందిర్ల మంజుల, వశెక పద్మలకు అంగన్‌వాడీ టీచర్లు సంప్రదాయబద్ధంగా సీమంతం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు తొలిసారి ఘనాహారాన్ని తినిపించే అన్నప్రాశన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగాపూర్ గ్రామ ఉప సర్పంచ్ లెండుగురే ఇస్తారి హాజరయ్యారు. పోషణ్ పక్వాడ లక్ష్యాలను వివరిస్తూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భారతి, సుష్మప్రతిభతో పాటు ఆశ కార్యకర్త నిర్మల, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం



**మంచిర్యాల, 21, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య తెలిపారు. మంగళవారం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నమ్నూర్ డివిజన్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల నుండి నేరుగా ధాన్యం కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం విక్రయానికి వచ్చే రైతుల కోసం అవసరమైన వసతులు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ కాంటాలు, తేమ కొలిచే యంత్రాలు, గోనె సంచులు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. గతంలో దళారుల కారణంగా రైతులు పంట విక్రయంలో నష్టపోయారని, ప్రస్తుతం మహిళా సంఘాల ద్వారా కొనుగోలు నిర్వహించడం మంచి పరిణామమని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించు కొని ఆర్థికంగా లాభపడాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం ఉండేలా ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. ఇదిలా ఉండగా, స్థానిక రైతులు మరో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరగా, మార్కెటింగ్ అధికారులతో చర్చించి త్వరలోనే అదనపు కేంద్రం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పథక సంచాలకులు డి. సుభాష్, వ్యవసాయ అధికారి రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ముని, డివిజన్ కార్పొరేటర్లు లగిశెట్టి రాజయ్య, రాచమల్ల కమల, టి.ఎం.సి. చంద్రయ్య, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, ఏరియా లెవెల్ ఫెడరేషన్ ప్రతినిధి సామల మల్లీశ్వరి, మహిళా సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## విశ్వప్రసాదరావును పరామర్శించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**మాతృమూర్తి మృతికి సంతాపం.. కుటుంబ సభ్యులకు ఓదార్పు**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాదరావు మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మంగళవారం మంచిర్యాలలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా విశ్వప్రసాద రావును ఓదార్చిన ఎమ్మెల్యే.. మాతృమూర్తిని కోల్పోవడం బాధాకరమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు ఎం.సరస్వతి, ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, మాజీ సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు సయ్యద్ నిసార్, సమద్, జీవన్, సందీప్, బలరాం నాయక్ ఉన్నారు. వీరంతా విశ్వప్రసాదరావును పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ సహా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు విశ్వప్రసాదరావును కలిసి సంతాపం ప్రకటించారు

## సంక్షేమ వారాన్ని విజయవంతం చేయాలి

**గురుకులాల్లో మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు: సీఎస్ రామకృష్ణారావు**




**ఆసిఫాబాద్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలోజూ భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లాల అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. అన్ని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వంటశాలల మెరుగుదల, చిన్నపాటి మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు క్విజ్, డిబేట్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తల్లిదండ్రుల సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతిపై చర్చించాలని తెలిపారు. ప్రతి గురుకులంలో విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి ఫిర్యాదులకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. సంక్షేమ వారం కార్యక్రమాలపై రోజువారీ నివేదికలు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.

## ఉద్యానవన శాఖ వారి ఆధ్వర్యంలో రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ...



**తాండూర్ ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి** తాండూర్ మండలంలోని ద్వారకపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా ఐదు రకాల కూరగాయ విత్తనాల మినీ కిట్లను పంపిణీ చేశారు. ఉద్యాన విస్తరణ అధికారిణి ఎంబడి శ్వేత రాణి, సర్పంచ్ మాసాడి తిరుపతి, చేతుల మీదుగా రైతులకు 5 రకాల కూరగాయ విత్తనాల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా విస్తరణ అధికారిణి శ్వేత రాణి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహించేందుకు ఇంటి పంటల సాగును అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ మినీ కిట్లను ఉచితంగా అందిస్తోందన్నారు. ప్రతి కిట్‌లో 5 రకాల నాణ్యమైన విత్తనాలు ఉన్నాయని తెలిపారు. కూరగాయల సాగులో రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ పద్ధతుల్లో పంటలు పండించాలని కోరారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మంత్రి ఉన్న సమావేశం లోనె నాయకుల మధ్య మాటల యుద్ధం

**జైపూర్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** జైపూర్ మండల కేంద్రంలోని సాగర్ రావు హోటల్‌లో రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచుల సమావేశం తీవ్ర ఉద్రిక్తతల మధ్య రసాభాసగా మారినట్లు విశ్వసనీయ సమాచారం, సాధారణంగా గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చించాల్సిన ఈ సమావేశం అనూహ్యంగా రాజకీయ వాగ్వాదాలకు వేదిక కావడం గమనార్హం. సమావేశం ప్రారంభంలో అన్ని సర్పంచులు, పార్టీ నేతలు హాజరై తమ తమ సమస్యలను ప్రస్తావిస్తూ చర్చ సాగుతుండగా, జిల్లా స్థాయి నాయకుడిగా చెప్పుకునే ఓ నేత ఆకస్మికంగా మాట్లాడేందుకు లేచి, తన అసంతృప్తిని వ్యక్తం చేయడం మొదలుపెట్టినట్లు తెలిసింది, గత కొంతకాలంగా పార్టీలోనూ, గ్రామాల్లోనూ తన ప్రాభవం తగ్గిపోవడం, అనుచరులు దూరమవుతుండటం వంటి పరిణామాల నేపథ్యంలో ఆ నాయకుడు అసహనానికి గురై ఉన్నాడని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో మంత్రి సమక్షంలోనే తన ఉనికిని చాటుకునే ప్రయత్నంలో భాగంగా మరో నాయకుడిపై తీవ్ర ఆరోపణలు చేయడం పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చింది. ఆ ఆరోపణలను తట్టుకోలేకపోయిన మరో నేత కూడా ఘాటుగా ప్రతిస్పందించడంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఒకరిపై ఒకరు వ్యక్తిగత ఆరోపణలు చేసుకుంటూ గట్టిగా అరుస్తూ వాగ్వాదానికి దిగడంతో సమావేశం నియంత్రణ తప్పిన పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. సమావేశ మందిరంలో ఉన్న సర్పంచులు, ఇతర నాయకులు మొదట్లో వారిని సమాధానపరిచే ప్రయత్నం చేసినప్పటికీ, వాగ్వాదం మరింత ముదిరి ఉద్రిక్తతలకు దారి తీసింది. ఈ సమయంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కొంతసేపు పరిస్థితిని గమనిస్తూ ఉండి, అనంతరం జోక్యం చేసుకుని ఇద్దరు నాయకులను శాంతింపజేసినట్లు తెలిసింది. మంత్రి జోక్యంతో పరిస్థితి కొంతవరకు చల్లారినప్పటికీ, సమావేశం అసలు ఉద్దేశ్యం దారి తప్పడంతో చివరకు సమావేశాన్ని ముగించి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. ఈ ఘటన స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# బర్త్ డబుల్ ఎంట్రీ? బర్త్ రికార్డులో డబుల్ గేమ్?

**--కార్పొరేషన్ అధికారుల పనితీరు పై అనుమానాలు**

**మంచిర్యాలరూరల్ ఏప్రిల్21(ప్రజాజ్యోతి)**జనన ధృవీకరణ పత్రాల జారీలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో తీవ్ర లోపాలు వెలుగులోకి వస్తున్నాయి.ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు మున్సిపాలిటీల నుంచి జనన ధృవీకరణ పత్రాలు జారీ అయినట్లు బయటపడిన సమాచారం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.ఈఘటన పరిపాలనా వ్యవస్థపై అనేక అనుమానాలను రేకెత్తిస్తోంది.జనన--మరణాల నమోదు రిజిస్ట్రేషన్ అఫ్ బర్త్‌అండ్ డెత్స్ యాక్ట్ 1969 ప్రకారం కట్టుదిట్టమైన నిబంధనలతో నిర్వహించబడుతుంది.ఈ చట్టం ప్రకారం జననం జరిగిన ప్రదేశంలోనే నమోదు చేయాలి.ఒకసారి నమోదు జరిగిన తర్వాత అదే ఆధారంగా ధృవీకరణ పత్రం జారీ చేయాలి.సాధారణంగా నెల రోజుల్లోపు నమోదు పూర్తి కావాలి. ఆలస్యమైతే సంబంధిత రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవడం తప్పనిసరి,కాని మంచిర్యాల కార్పొరేషన్లో ఈనిబంధనలు పూర్తిగా ఉల్లంఘించబడ్డాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.లభ్యమైన వివరాల ప్రకారం ఒకే వ్యక్తికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఒక జనన ధృవీకరణ పత్రం జారీ కాగా,అదే వ్యక్తికి పెద్దపల్లి జిల్లా పరిధిలోని మరో మున్సిపాలిటీ నుంచి మరో జనన ధృవీకరణ పత్రం జారీ అయినట్లు తెలిసింది.ఈ రెండు పత్రాల్లో తేదీలు, నమోదు వివరాలు పరస్పరం విరుద్ధంగా ఉండటం గమనార్హం. సాధారణంగా జనన ధృవీకరణ పత్రం జారీ ప్రక్రియలో హెల్త్ అసిస్టెంట్ ప్రాథమిక విచారణ,సానిటరీ ఇన్‌స్పెక్టర్ ధృవీకరణ, అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆమోదం వంటి దశలు తప్పనిసరిగా ఉండాలి.ఈ ప్రక్రియను పాటించకుండా పత్రాలు జారీ అయ్యాయా? లేక కేవలం పేపర్‌పై మాత్రమే పూర్తి చేసినట్లుగా చూపించారా? అన్నది స్పష్టత రానివిషయంగా మారింది. ఈవ్యవహారంలో అభ్యర్థులు తప్పుడు సమాచారం ఇచ్చారా?లేక అధికారుల నిర్లక్ష్యం కారణమా? లేదా ఒత్తిళ్లకు లోనై పత్రాలు జారీ చేశారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఆలస్యంగా నమోదైన కేసుల్లో రెవెన్యూ అధికారుల ప్రొసీడింగ్స్ తప్పనిసరిగా ఉండాలి.రెండు వేర్వేరు ప్రాంతాల్లో అలాంటి అనుమతులు ఎలా లభించాయి అన్నది కీలక ప్రశ్నగా మారింది.ప్రభుత్వ రికార్డుల విశ్వసనీయతపై కూడా ఇది ప్రభావం చూపే అవకాశం ఉంది.ఒకే వ్యక్తికి రెండు జనన ధృవీకరణ పత్రాలు జారీ కావడం సాధారణ లోపంగా చూడలేము. ఇది వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేసే సంఘటన.ఇప్పటికైనా కార్పొరేషన్ లోని లోపాలపై జిల్లా కలెక్టర్ తో సహా వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ రీజనల్ డైరెక్టర్,సిడిఎంఎ ఉన్నతాధికారులు తక్షణమే ఈ ఘటన పైస్పందించి సమగ్ర విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మున్సిపల్ వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.





## మార్నింగ్ వాక్‌లో ఎంపీ గడ్డం వంశీకృష్ణకు సన్మానం



**మంచిర్యాల, 21,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ వివేక్ శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియంలో నిర్వహించిన మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, మహిళలు, కార్మిక వర్గం, స్థానిక ప్రజలతో ఆయన మమేకమయ్యారు.ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ నిరంతరం కృషి చేస్తున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. నర్సింగ్, జిల్లా నియోజకవర్గ ఏరియా నాయకులు కే. వినయ్ ప్రశాంత్, డి. మురళి, బి. ఒదేలు, బి. నర్సయ్య, సిచ్ వాసు, ఎం. శ్యాముల్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యల కారణంగా మనస్థాపం చెంది

**సొంత ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని మరణించిన సాన సంతోష్**

**భార్య సాన సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి:బి దర్యాప్తు చేస్తున్న సిర్పూర్ (టి)) ఎస్.ఐ, డి.సాగర్:బిబి**



**ఏప్రిల్ 21, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని గోవింద్ పూర్ కు చెందిన సాన సంతోష్ (38) అనారోగ్య కారణాల వల్ల మనస్థాపం చెంది తన సొంత ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోవడంతో ఇంట్లో విషాదశాయలు అములు కొన్నాయి. మృతి చెందిన సాన సంతోష్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో అనారోగ్య సమస్యలు ఇబ్బంది కరంగా మారడంతో మనస్థాపం చెంది ఉరి వేసుకుని చనిపోవడంతో మండల కేంద్రంలో విషాద ఛాయలు మినంటాయి వీరికి ఇద్దరు సంతానం కుమారుడు, కూతురు కలరు. వీరి మృతితో భార్య పిల్లలు అనాధలు గా మిగిలారు. ఇంటి యజమాని పెద్ద దిక్కున మరణించడంతో రోదనలు మిన్నంటాయి, ఇంటి పెద్ద దిక్కున కోల్పోయిన కుటుంబం జీవన ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. సిర్పూర్ (టి) ఎస్ఐ, సాగర్ తెలిపిన వివరాల ప్రకారం మరణించిన సాన సంతోష్ భార్య సాన సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందని ఎస్ఐ సాగర్ అన్నారు.దర్యాప్తు చేస్తున్నామని సిర్పూర్(టి)ఎస్సై,డి. సాగర్ తెలిపారు.

## టిప్పర్ ను డీకోని ఒకరు మృతి



**జన్నారం,ఏప్రిల్21(ప్రజాజ్యోతి)** మండలంలోని తపాల్ పూర్ చెక్ పోస్ట్ వద్ద మంగళవారం ఆగి ఉన్న టిప్పర్ ఢీకొని మంచిర్యాలకు చెందిన బిల్ల మహేందర్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు జన్నారం ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్ తెలిపారు. ఎస్సై మరియు మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గత 25 సంవత్సరాల క్రితం రేండ్లగూడ గ్రామం నుండి ఉపాధి నిమిత్తం మంచిర్యాల వెళ్ళి అక్కడ మార్బల్ పని చేస్తు జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో దండేపల్లి మండలంలోని నాగ సముద్రం గ్రామంలో మార్బల్ పని చేస్తు మంగళ వారం రాత్రి తన స్వగ్రామం అయిన రేండ్లగూడ గ్రామానికి వెళ్దామని వస్తుండగా తపాల్ పూర్ చెక్ పోస్టు వద్ద ఆగి ఉన్న టిప్పర్ ను డీకోనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతునికి భార్య రమతో పాటు ఒక కూతురు రిషిత, కుమారుడు సాయిశివన్‌లు ఉన్నారు. రేండ్లగూడ గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా వైద్య శిబిరం నిర్వహణ

**వేసవి తీవ్రతపై హెచ్చరిక.. బయటకు వెళ్లొద్దని సూచన**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చిచ్‌పల్లి గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ ఆధ్వర్యంలో ఎలాంటి లక్షణాలు లేని 45 మంది నుంచి రక్త నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో 58 మందిని పరీక్షించి, 46 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హెచ్ఈఓ రవిదాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటున్నందున ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండాలని హెచ్చరించారు. తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే నీటి బాటిల్ వెంట తీసుకెళ్లాలని, తలకు టోపీ, కాళ్లకు చెప్పులు తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. చిన్నపిల్లలు, గర్భిణులు, వృద్ధులు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునంద,ఆశ కార్యకర్తలు మనుకబాయి, కిస్టుబాయి పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలు చలో సబ్ కలెక్టర్ కార్యాలయం. నిరసన ధర్నా విజయవంతం

## సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ వినతి పత్రం సమర్పణ

## సమస్యల పరిష్కారానికి సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల హామీ:

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్:

**ఏప్రిల్ 21, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని కాగజ్నగర్ మండలంలో ఉన్న సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు తక్షణ పరిష్కారం కొరకు తలపెట్టిన ఉపాధి హామీ కూలీలు చలో సబ్ కలెక్టర్ కార్యాలయం కార్యక్రమా నికి తరలివచ్చిన ఉపాధి హామీ కూలీలతో కలిసి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ సబ్ కలెక్టర్ కార్యలయాన్ని ముట్ట డించి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేపట్టారు. కూలీల సమస్యలు పరి. ష్కరించాలని నినాదాలు చేశారు. సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాకు వినతి పత్రం సమర్పించారు. సాను కూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ ఉపాధి హామీ కూలీల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. సిర్పూర్(టి)నియోజక వర్గంలో కాగజ్న గర్ డివిజన్‌లో ఉపాధి హామీ హామి కూలీలకు ఎక్కడ కనీస సౌకర్యాలు లేవని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో కార్మికులకు మంచినీరు, టెంట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో లేవని, మూడు నెలలుగా వేతనాలు బకాయి పడి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా, పని ప్రదేశాల్లో అమలు చేస్తున్న రెండు ఫోటోల విధానం వల్ల అనేక మంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని, ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని, వాచర్లకు సంవత్సరం పొడవునా పని కల్పించాలని, ప్రతి ఉపాధి కూలీకి సంవత్సరానికి కనీసం ?200 పనిదినాలు



కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసత్ భారత్ జి రామ్ జి విధానం వల్ల కార్మికుల ఉపాధికి ముప్పు వాటి ల్లుతోందని విమర్శించారు. సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల కార్మికులతో మాట్లాడి సమస్యలను సానుకూలంగా స్పందిస్తూ అన్ని సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు పని ప్రదేశాల్లో తక్షణమే మంచినీరు, టెంట్లు, మెడికల్ సదుపాయాలు కల్పించేందుకు అధికారు లకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ప్రతి మండల అధికారులతో సమీక్ష నిర్వహిం చి సమస్యలు పరిష్కరిస్తా మని, తాను స్వయంగా పని ప్రదేశాలను సందర్శిస్తానని పేర్కొన్నారు. కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. కాగజ్ నగర్ ఇన్చార్జ్ ఎంపీడీవో గౌరీ శంకర్ కు వెంటనే కనీస సదుపాయా లు కల్పించాలని ఆదేశించారని అన్నారు. లేని చో చర్యలు తీసుకో వలసి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బొర్కుట్ రాజేందర్, సిఐటియు జిల్లా కార్యదర్శి జాదవ్ రాజేందర్, ఎన్‌పీ ఆర్‌డీ జిల్లా అధ్యక్షులు పండుగ రాజేష్, భారీ సంఖ్యలో ఉపాధి హామీ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు, వాచర్లు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఉద్యోగుల బదిలీలకు గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్ :** తెలంగాణలో బదిలీల కోసం చాలా కాలం నుంచి వేచి చూస్తున్న ఉద్యోగులకు రేవంత్ రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. ఉద్యోగుల బదిలీలపై ఇప్పటివరకు ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఉద్యోగుల బదిలీలకు సంబంధించి.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీవో విడుదల చేశారు. మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రంలోని అర్హులైన ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్లకు అనుమతులు కల్పించింది. 3 ఏళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో, ప్రభుత్వోద్యోగుల బదిలీలకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ క్రమంలో మే ఒకటో తేదీ నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీకి అనుమతి ఇచ్చింది. ఒకేచోట మూడేళ్లు దాటిన వారు బదిలీ కావడానికి అనుమతిని మంజూరు చేసింది. కాగా, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రియపై సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదిలీల ఫైల్‌పై తాజాగా సీఎం రేవంత్ రెడ్డి.. సానుకూలంగా స్పందించడంతో అధికారిక ఉత్తర్వులు వెల్లడి అయ్యాయి. చివరిసారిగా 2024లో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు జరిగాయి. అదే సమయంలో ఒకేచోట 4 ఏళ్లు పని చేసిన ఉద్యోగులను తప్పనిసరిగా ట్రాన్స్‌ఫర్ చేయనున్నారు. ఇక స్పౌ?జ్, మెడికల్, డిసెబిలిటీ ఉన్నవారికి ఈ బదిలీల్లో ప్రాధాన్యత కల్పించనున్నట్లు జీవోలో ప్రభుత్వం పేర్కొంది

## నిధులపై చర్చకు సిద్ధమా

**హైదరాబాద్ :** తెలంగాణ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం అందించిన నిధుల విషయంలో తాము చర్చకు ఎప్పుడూ సిద్ధమేనని రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు స్పష్టం చేశారు. గత పదేళ్లలో కేంద్రం తెలంగాణకు రూ. 12 లక్షల కోట్లు ఇచ్చిందని, కేవలం గత రెండేళ్లలోనే రూ. 1.5 లక్షల కోట్లు కేటాయించిందని గణాంకాలతో వివరించారు. కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడికి వచ్చినా తాను చర్చకు సిద్ధమని, వారు ఎప్పుడు సిద్ధమో చెబితే తాను వస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఢిల్లీకి వచ్చింది కేవలం కాళేశ్వరం కేసులో చట్టపరమైన సలహాల కోసమేనని, ఆయన తమతో ఎలాంటి రాయబారాలు నడపడం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం మీద సీబీఐ విచారణ కోరాల్సింది పోయి, కేవలం నాణ్యత లేని బ్యారేజీల మీద మాత్రమే విచారణ కోరడం రేవంత్ రెడ్డి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఎండగట్టారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిన ప్రాజెక్టుపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు.

### యూ టర్న్‌ల సీఎం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రేవంత్ రెడ్డి మాట మారుస్తున్నారని ఆరోపించారు. గతంలో ఈ ప్రాజెక్టు ఎందుకూ పనికిరాదని, గోదావరిలో కొట్టుకుపోయిం దని విమర్శించిన రేవంత్... ఇప్పుడు దానిపై ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని అప్పట్లో గగ్గోలు పెట్టి, ఇప్పుడు సీబీఐకి కేవలం 9 వేల కోట్ల స్కామ్ జరిగిందని అర్థం లేని లేఖ రాయడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్నించారు. అసలు

## ఓల్డ్ సిటీలో జంట హత్యలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ శివార్లలోని సుల్తాన్‌పూర్ ప్రాంతంలో జరిగిన జంట హత్యలు స్థానికంగా కలకలం రేపాయి. శంషాబాద్ జోన్ డిసిపి బి. రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏప్రిల్ 20వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో నగరంలోని పాతబస్తీ మీర్ చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇంట్లో హత్య జరిగిందని సమాచారం పోలీసులకు అందింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. అజ్మీరా, అకీల్ అనే వ్యక్తులు తమ నివాసంలోనే మృతదేహాలుగా కనిపించారు. స్థానికుల సమాచారం ప్రకారం మృతుల సొంత సోదరుడే ఈ దారుణానికి పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమిక విచారణలో అనుమానిస్తున్నారు. కుటుంబ కలహాలు లేదా మరేదైనా కారణంతో ఈ హత్యలు జరిగాయా అనే కోణంలో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు.

## ఏపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం మాయ మాటే..

**హైదరాబాద్ :** కొల్లేరు సరిహద్దుల అంశంపై కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. అభయారణ్యం పరిధి నుంచి ఆ 20వేల ఎకరాలను మినహాయించాలని కోరింది. అయితే ఈ లేఖపై జసేన పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ స్పందించారు. కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాయడం మాయ మాటే అంటూ బాంబ్ పేల్చారు. ఏపీ ప్రభుత్వం మళ్లీ పాత పాటే పాడిందంటూ బొలిశెట్టి ఘాటుగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొల్లేరుకు సంబంధించిన అంశాలపై కేంద్రానికి లేఖ రాసింది. కొల్లేరు వన్యప్రాణి అభయారణ్యం సరిహద్దుల మార్చేందుకు అనుమతించాలని కోరింది. అభయారణ్యం పరిధి నుంచి 20 వేల ఎకరాల జిరాయితీ, డీ–పట్టా భూముల్ని మినహాయించాలని కోరింది. ఏపీ కేబినెట్‌లో ఫిబ్రవరి 24న చేసిన తీర్మానాన్ని లేఖలో ప్రస్తావించారు. ఈ మేరకు కేంద్ర సాధికార కమిటీ సభ్య కార్యదర్శికి రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే లేఖ రాశారు. అయితే ఏపీ ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖపై జనసేన పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ స్పందించారు. కొల్లేరు సరిహద్దులపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందని చెప్పడం పూర్తిగా మాయ మాటగా అభిప్రాయపడ్డారు బొలిశెట్టి సత్యనారాయణ. ఏపీ ప్రభుత్వం కేంద్ర సాధికార కమిటీకి (సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ) పంపిన లేఖను ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. తాజాగా ఏపీ ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖలో కొత్తగా ఏమీ లేదని.. 2018 నుంచి పాడుకుంటూ వస్తున్న గత ప్రభుత్వాల పాత పాటే అంటూ విమర్శించారు. గతంలో పంపిన అసెంబ్లీ తీర్మానం మరోసారి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ కి పంపారని.. పాత పాటే మళ్లీ పాడారని ధ్వజమెత్తారు.'2018 మార్చి 27న జరిగిన ఔఃచిఒ 48వ స్టాండింగ్ కమిటీ మీటింగ్ మినిట్స్ చూస్తే.. జాతీయ వన్యప్రాణి బోర్డు వన్యప్రాణులను కాపాడేందుకా? లేక చేపల చెరువుల వ్యాపారవేత్తల వ్యాపార ప్రయోజనాలను కాపాడేందుకా?' అనే అనుమానం తప్పక వస్తుందన్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం నుంచి నెల్లూరు వరకు అనేక తీర ప్రాంతాల్లో సముద్రపు నీరు భూములోకి దాదాపు 40 నుంచి 60 కిలోమీటర్ల వరకు చొచ్చుకొని రావడానికి గల కారణాల గురించి చెబుతానన్నారు. రాష్ట్రంలోని తీర ప్రాంత భూముల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన కఠిన నిర్ణయాలతో, మరికొన్ని ఆశ్చర్యపరిచే వాస్తవాలతో మీడియా ముందుకు త్వరలో వస్తానని చెప్పుకొచ్చారు బొలిశెట్టి సత్యనారాయణ. ఏపీ ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖలో కీలక అంశాలను ప్రస్తావించించింది. కొల్లేరు అభయారణ్యంలో దాదాపు 20వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించినవని లేఖలో తెలిపారు. ఆ భూముల్ని కొనసాగిస్తూ సరిహద్దులు నిర్ణయించడాన్ని స్థానికులు వ్యతిరేకిస్తున్నారని ఏపీ ప్రభుత్వం గుర్తు చేసింది. గతంలో జరిగిన అంశాలను ప్రస్తావించి.. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. కొల్లేరు అభయారణ్యం సరిహద్దుల మార్పునకు ఏపీ కేబినెట్ తీర్మానం చేసిందని.. అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర సాధికార కమిటీకి ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. ఈ లేఖను ప్రస్తావిస్తూ బొలిశెట్టి సత్యనారాయణ ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు.